జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

ఆదివారం | 6 | జులై | 2025 ◆ పేజీలు : 4

## కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి

**ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే రాకపోకలకు అనుమతి స్తున్నామని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు.వంతెన కింద చాప్టా రోడ్డు పై జరుగుతున్న మరమ్మతుల అనంతరం తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు ఇతర వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.





# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మతులపై నివేదిక అందించాలి
- రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి
- ఖమ్మం నగరంలోని రెసి డెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి,పూర్తి చేయాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం,గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్క రించాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్

మిగతా 2 లో...



## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసిన రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ

**గ్రామంలో పలు అభివృద్ధి పనులను భట్టి దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు**

**బోనకల్,జూలై05(ప్రజాజ్యోతి):** రావినూతల గ్రామ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను శనివారం హైద్రాబాదులోని ప్రగతి భవన్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన చర్చించారు, గ్రామంలో సిసి రోడ్లు,బడి తండా దుద్దుకూరి ముత్యాలమ్మ గుడి వరకు బీటి రోడ్డు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు,అలాగే రావినూతల గ్రామం నుంచి వివిధ గ్రామాలకు

మిగతా 2 లో...

## ఖమ్మంలో నిమ్స్ తరహాలో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

- డాక్టర్ డే సందర్భంగా పలువురు డాక్టర్లకు మెమెంటో అందజేత
- నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు ఆగస్టు 2న

2 లో..



- ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, మున్నా నాగేశ్వరరావు

## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం... డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి జూలై5 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని ద్వారకాపురి కాలనీ రోడ్ నెంబర్ 8 బైబిల్ మిషన్ పాస్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేసేందుకు,గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...

## మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు



**పాలేరు జూలై 5 ప్రజా జ్యోతి :** ఈనెల 6,7 తారీకుల్లో కూసుమంచి మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం పార్టీ ఆఫీస్ పద్మారెడ్డి భవన్లో నిర్వహించడం జరుగుతుంది అని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగాసాంఘిక, ఆర్థిక ,రాజకీయ, సామాజిక , అంశాలపై అదే విధంగా ఈనాడు ప్రపంచవ్యాప్తంగా అమెరికా తన ఆధిపత్య దాడులను వ్యాపారాధిపత్యాన్ని లాభాధిపత్యాన్నిదానికోసం అనేక దేశాల్లో సరిహద్దుల మత వివాదాలు ఎలా సృష్టిస్తుంది కార్యకర్తలకు తెలియజేయడం కోసం ఈ యొక్క రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ,పాలే డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ,రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ కూసుమంచి మండల సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు బీజేపీ నాయకుల వినతి పత్రం



**బోనకల్,జూలై 05,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ రెవెన్యూ పరిధిలో వ్యవసాయ నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారంను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయగా అట్టి ట్రాన్స్ఫారం తిరిగి త్వరగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు,స్థానిక బిజెపి నాయకులతో కలిసి శనివా రం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ ప్రవీణ్ కు వినతిపత్రం అందించారు.మిర్చి పంట కోసం విత్తనాలు నాటి ఉన్నాయని, నీరు లేకపోతే అవి మొలకెత్తక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, కావున విద్యుత్ అధికారులు వెంటనే ట్రాన్స్ఫారం మరమ్మతులు జరపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్,గ్రామ రైతులు నరసింహారావు, పురుషోత్తం పాల్గొన్నారు.

## గీత కార్మికుడు కుటుంబానికి భాగం ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**బోనకల్, జులై 05, (ప్రజా జ్యోతి):** ఇటీవల తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన గీత కార్మికుడి కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ శనివారం రూ . 5 వేలు ఆర్థిక సాయమందించారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మంద రాములు ఇటీవలే ప్రమాదవశాత్తు తాటి చెట్టుపైనుండి కిందపడి మర ణించిన విషయం తెలిసిందే,మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆర్థిక సాయమందించిన అనంతరం ఫౌండేషన్ సభ్యులు భాగం రాధా కృష్ణ మాట్లాడుతూ మృతుడి కుటుంబంలోని చిన్నారుల చదువుల అవసరాల నిమిత్తం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మరికొందరు దాతలు ముందు కొచ్చి ఈ కుటుంబంలోని చిన్నారుల చదువుకు భరోసానివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి…)



పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు.అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి,విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా,కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని, టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా.పురందర్,ప్రిన్సిపాళ్లు విజయదుర్గా,శైలజ,రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి,ఉపాధ్యాయులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నిమ్స్ తరహాలో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని,మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ,బివికె కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కు,గొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్. నున్నా నాగేశ్వరరావు ,మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహించడానికి ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐసీయూ బెడ్లు సంఖ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా తక్కువగా వున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బెడ్స్ లేక ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు.చుట్టుపక్కల వివిధ రాష్ట్రాల నుంచి, వివిధ జిల్లాల నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ వేలాది మంది పేషెంట్లు వస్తున్నారని, సౌకర్యాలు మరింత పెరిగేలా వైద్య సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ,రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా కల్పిస్తామని వారు తెలిపారు.డాక్టర్ డే సందర్భంగా మెడికల్ క్యాంపు కు ప్రతి నెల నెలా తప్పకుండా టైం ఇస్తున్న ప్రముఖ డాక్టర్లు సి.భారవి, పిల్లలమర్రి సుబ్బారావు,జెట్ల.రంగారావు,జి.రాజేష్ వెంకటేశ్వర్లు,భాస్కర్,రమణా రెడ్డి తదితర డాక్టర్లకు మెమెంటో అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్,నరసింహారావు,సుధాకర్ ,శివనారాయణ, పి ఝాన్సీ,వాసిరెడ్డి వీరభద్రం, జె వెంకన్న బాబు, పి వాసు,అఫ్జల్ ,పి.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసిన రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ

(మొదటి పేజీ తరువాయి…)

వెళ్లే లింకురోడ్లు నిర్మాణంపై వినతిపత్రం అందించారు,దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి,జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ జానీ పాషా,మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే,ఇందిరమ్మ కమిటీ మెంబర్ బంధం సైదులు,సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, తదితరులు ఉన్నారు.

## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం… డాక్టర్ మట్టా.

(మొదటి పేజీ తరువాయి…)

ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ బయాప్సీ టెస్ట్ చేపించటం ఎంతో అదృష్టమని,లోపల ఏమి జరుగుతున్నది ఎవరికి తెలియదు కాబట్టి, ముందుగానే వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని, అదేవిధంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే వీధిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు జరుగుతుంటే పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, బిల్లులు వస్తున్నాయా, మంచిగా కట్టుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి చెందాలని నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావుగఫార్,వేల్పుల ప్రసాదు,రాజు, పాస్టర్లు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన ఐదు రోజుల అకౌంటింగ్ సర్టిఫికేట్ కోర్సు తరగతులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక ప్రపంచంలో అన్ని రంగాలు అకౌంటింగ్ తో ముడిపడియున్నాయని, యస్.బి ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.కళాశాలలోని ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న "ట్యాలీ విత్ జి.యస్. టి.శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్ కు దీటుగా అకౌంటింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ట్యాలీ వంటి సాఫ్ట్ వేర్ పై అవగాహన కలిగి ఉండటం ప్రతి మేనేజ్మెంట్ విద్యార్ధికి అవసరమని తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ టాస్క్ సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు విద్యార్ధులకు అకౌంట్స్ పై ఆసక్తి ని పెంపొందించాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి.ధాత్రి తెలిపారు. విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్ వేర్ పై ల్యాబ్లో శిక్షణ అందించడం ద్వారా లెడ్జర్స్ ఎంట్రీ, కొత్త కంపెనీల అకౌంట్ల తయారిల పై ప్రాక్టికల్స్ తో అనుభవం సాధించారని తెలిపారు. జి.యస్.టి. వల్ల ఆర్ధిక రంగంలో ఎన్నో మార్పులు సంభవించాయని మేనేజ్మెంట్ విద్యార్థులుగా మారిన అకౌంటింగ్ విధానాలపై అవగాహన తప్పని సరి అని, ఇటువంటి శిక్షణలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటా యని కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్ కుమార్ తెలిపారు. చివరి రోజు విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్ ద్వారా సర్టిఫికేట్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ టి.రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి.శివప్రసాద్, డా జె.రవీంద్రబాబు, డా యన్.శ్రీనివాసరావు, ఎం.బి.ఏ.విభాగ అధిపతి డా పి. రామకృష్ణ, టి.పి.ఒ. యన్.సవి కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## నల్లబోతుల కుటుంబానికి డాక్టర్ మట్టా పరామర్శ



**సత్తుపల్లి జూలై5(ప్రజా జ్యోతి ):** పట్టణానికి చెందిన నల్లబోతుల ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. శనివారం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట గాదె చెన్నారావు,రవి,కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లు అందించటమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

- ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు
- ఇటీవల మోకాళ్ళ శాస్త్ర చికిత్స జరిగిన మంగపతికి పరామర్శ



**కల్లూరు జూలై 05(ప్రజా జ్యోతి):** కల్లూరులో ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు సుడిగాలి పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా లింగాల గ్రామంలో దేవరపల్లి మంగపతి ఇటీవల కాలంలో మోకాళ్ళ శాస్త్ర చికిత్స చేయించుకోవడంతో ఆయనను పరామర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఎకరానికి నీళ్లు అందించి రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు.ఈ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని, రైతంగానికి సాగునీరు అందించే దిశగా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. రైతులను సకాలంలో ఆదుకునే విధంగా సీఎం తొమ్మిది రోజులలో రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేశారన్నారు.రైతులు పైసలకు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం సహాయం చేస్తుందని, సన్న ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి మాట నిలబెట్టుకుందని అన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారా రిపేర్ పనులు రైతాం గానికి ఎక్కడ ఇబ్బంది లేకుండా ఎక్కడైతే రిపేర్లు ఉన్నాయో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ ధనం ఎక్కడ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టెలిఫోన్ కమ్యూనికేషన్ డైరెక్టర్ యాస వెంకటేశ్వరావు, మట్టూరి జనార్ధన్,కాటేపల్లి కిరణ్ కుమార్, తాళ్ల వెంకటేశ్వరావు, యాస శ్రీకాంత్, చందు నాయక్,పలువురు నాయకులు అభిమానులు తదితరు పాల్గొన్నారు.

## నూతన సీఐ గా టి.శ్రీహరి



**సత్తుపల్లి జూలై5 (ప్రజా జ్యోతి ):** నూతన సిఐగా తుమ్మలపల్లి శ్రీహరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన టి కిరణ్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ నుంచి శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని ఎస్సై లో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికినారు.

## కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు రాజీనామా



**నేలకొండపల్లి, జులై 5 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దండా సత్యనారాయణ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన దండా సత్యనారాయణ శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... పార్టీలో గత 50 ఏళ్లగా పని చేస్తున్నాని పేర్కొన్నారు. పదేళ్లు పాటు అధికారంలో లేకున్నా పార్టీ కోసం కార్యకర్త గా పని చేసినట్లు పేర్కొన్నారు.కానీ గ్రామంలో కొంత మంది స్వార్థం కోసం పార్టీ ఆదేశాలను పక్కన పెట్టి... ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతే కాకుండా గ్రామానికి సంబంధం లేని వారు మరింత ఆజ్యం పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు విషయంలో ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. కావునా మనస్థాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కు పంపించినట్లు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని కార్మికులు సమ్మె నోటీసు అందజేత



**తల్లాడ, జులై 5 (ప్రజా జ్యోతి ):** ఈనెల 9వ తేదీ నుండి జరగనున్నదేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొంటారని తల్లాడ మండల గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం తల్లాడ మండల అధికారులకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావుకు నోటీసు అందించారు. అనంతరం యూనియన్ మండల అధ్యక్షులు సంఘసాని శ్రీహరి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని, పని భారాన్ని గుర్తించి వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మురళి, పంచాయతీ కార్మికులు ప్రసన్న, శంకర్, కంటే వెంకటేశ్వర్లు, శిరీష, లక్ష్మి ,జ్యోతి, సునీత, రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక స్వచ్ఛత కార్యాచరణ అవగాహన






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ఈరోజు అంబేద్కర్ జూనియర్ కాలేజీలో స్వచ్ఛత ప్రమాణం కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త వేరు వేరు చేయడం ఎంత ముఖ్యమో వివరించడమేకాకుండా, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే భయంకర పరిణామాలు గురించి అవగాహన కల్పించబడింది. విద్యార్థులు చురుకుగా పాల్గొని స్వచ్ఛతపై ప్రతిజ్ఞ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కాలేజీ ప్రిన్సిపల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్,సానిటరీ ఇన్స్పెక్టర్, కాలేజీ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ఘనంగా పీర్ల పండుగ



**పాలేరు జులై 5 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో మోహారం ఉత్సవాల్లో భాగంగా పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఉదయం ఊరంతా పీరీలతో ఊరేగింపు నిర్వహించగా రాత్రి పీరీల కొట్టం వద్ద ఏర్పాటు చేసిన గుండం చుట్టు ప్రదక్షిణలు చేశారు. మహిళలు, చిన్నారులు, పెద్దలు గుండం చుట్టు తిరుగుతూ ఉత్సవాన్ని సంబురంగా జరుపుకున్నారు. యువకులు ఈలలతో, కేకలతో డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. కులమతాలకు అతీతంగా ప్రజలు హాజరై సందడి చేశారు. టపాసులు కాల్చుతు సంబరాలు చేసుకున్నారు. మోహారం పండుగ నిర్వాహకులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు చేశారు.

## మినుము, కందుల విత్తనాలను పంపిణీ

- కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత






**పాలేరు జులై 5 ప్రజా జ్యోతి :**కూసుమంచి మండలంలోని రైతు వేదికలో శనివారం జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పథకంలో భాగంగా కందులు, మినుముల చిరు సంచుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిలో ఎల్.ఆర్.జి 52 రకాన్ని, మినుము యు.బి.ఎన్. 8 రకాన్ని పంపిణీ చేశామని తెలిపారు. ఈ విత్తనాలను తీసుకున్న రైతులు అదే పంటలో వేరే రకంతో కంట్రోల్ ప్లాట్ ను వేసుకొని తద్వారా రెండింటి మధ్య దిగుబడిలో వ్యత్యాసాన్ని, చీడపీడల ఉధృతిని గమనించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద వరిలో బీ.పి.టీ 5204 రకాన్ని సబ్సిడీతో రైతులకు అందజేశారు. అనంతరం రైతులకు అపరాల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు వాణి, రాధ, సీతారాం రెడ్డి, ఉమా నగేష్, టెక్నికల్ ఏవో అరుణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ,కూసుమంచి, నేలకొండపల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## కార్తీక్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

- పాల్గొన్న నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు



**బోనకల్, జూలై 5(ప్రజాజ్యోతి) :**మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు అక్క లేళ్ల మోనా కుమారి కుమారుడు లేళ్ల కార్తీక్ జన్మదినం సందర్భంగా రాయన్నపేట గ్రామంలోని బీసీ ఎస్సీ అంగన్వాడీ కేంద్రాలలో గల పిల్లలతో కేక్ కట్ చేయించి చాక్లెట్లు పంపిణీ చేశారు, అలాగే బోనకల్ మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు,వికలాంగులకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు,అన్నదానం ఏర్పాటు చేసిన కార్తీక్ బాబుకు వృద్ధులు వికలాంగులు ధన్యవాదములు తెలిపి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మధుర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మార్పులు ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు,యూత్ కాంగ్రె స్ మండల నాయకులు చింతకాయల సతీష్ ,మందా సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు టీఎన్ఎస్ఎఫ్

- టిఎన్ఎస్ఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించిన టిడిపి జిల్లా నాయకులు -కేతినేని హరిశ్చంద్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని ప్రస్తుతం విద్యారంగం సమస్యలపై విద్యార్థుల పక్షాన టీఎన్ఎస్ఎఫ్ ముందుండి పోరాడాలని టిడిపి జిల్లా నాయకులు కేతినేని హరిశ్చంద్ర పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టి.ఎన్.ఎస్.ఎఫ్) జిల్లా అధ్యక్షుడు కన్నేటి పృథ్వి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టి.ఎన్.ఎస్.ఎఫ్) చంద్రబాబు నాయుడు గారు స్థాపించిన నాటి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిందని అదేవిధంగా రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం అదేవిధంగా వారి హక్కుల కోసం పలు ఉద్యమాలు నిర్వహించిందని ఆయన అన్నారు.రాష్ట్రం ఒక విజ్ఞాన సమాజంగా ఉండాలని పేద బడుగు బలహీన వర్గాల బిడ్డలకు విద్యా ఫలాలు అందితేనే ఆ రాష్ట్రం ఆ దేశం తేజోవంతంగా ఉంటుందని, నాడు చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి రాష్ట్రంలో యాంత్రిక విద్యకు అదే విధంగా విద్యారంగానికి పెద్దపీట వేశారని నాడు ఆయన చేసిన కృషివల్లనే హైదరాబాద్ భాగ్యనగరానికి పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలు వచ్చాయని నాడు చంద్రబాబు నాయుడు గారు వేసిన బీజాలు నేడు మహావృక్షంగా మారి హైదరాబాద్ కు ఆదాయాన్ని తీసుకొని వస్తున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుత విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ప్రభుత్వంపై పోరాటం చేయాలని విద్యార్థుల పక్షాన నిలబడి విద్యార్థులకు మేలు జరిగే విధాన తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) పనిచేయాలని ఆయన టిఎన్ఎస్ఎఫ్ నేతలకు సూచించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కన్నేటి పృథ్వి మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలు మరియు ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ,బీసీ హాస్టల్ లో కనీసం మౌలిక సదుపాయాలు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని విదేశీ విద్యకు ప్రభుత్వం నిధులు సమకూర్చాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పారదోలే విధంగా చర్య లు తీసుకోవాలని అదేవిధంగా ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ కావాల ని దశలవారీగా ఆందోళనకు తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ టిఎన్ఎ స్ఎఫ్ సిద్ధమవుతుందని దీనిలో భాగం గానే ఈనెల 19వ తేదీన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించబడు తుందని ఆయన అన్నారు. దీనికి సం బంధించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కేతినేని హరిశ్చంద్ర, మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్, నాగండ్ల లక్ష్మణ్, చింత నిప్పు నాగేశ్వ రరావు, టీఎన్ఎస్ఎఫ్ నేతలు తేజ, హరిహరన్, వీరన్న, అర్జున్, లక్ష్మణ్, కార్తీక్, రాజు, రాము, నవీన్, పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు శీనన్న ఆత్మీయ భరోసా

- కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్
- భీమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి







**పాలేరు జులై 5 ప్రజా జ్యోతి :**పాలేరు శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి పాలేరు నియోజకవర్గం చనిపోయిన ప్రతి కుటుంబానికి ఇంటి పెద్ద కొడుకుగా తన వంతు సహాయం అందించాలని ఉద్దేశంతో పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అనే కార్యక్రమం చేపట్టారు. శనివారం కూసుమంచి మండలంలో చనిపోయిన 13 కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా 10,000 రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టె గురవయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వడిత్య సెట్ రామ్ నాయక్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, జిల్లా నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, రేలా వెంకటరెడ్డి, ప్రభాకర్, దేగల మల్సూర్, బోడ వీరన్న, సంగబత్తుల లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, రమేష్ రెడ్డి, లోకా నాయక్, మీరాబాయి, బెల్లంకొండ కిరణ్, చాట్ల పరశురాం, కూసుమంచి మండల యూత్ సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ రెడ్డి, కో-కన్వీనర్ గోకినపల్లి గోపి, అశోక్ రాంకీ రెడ్డి, సండ్ర వీరభద్రం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృష్ణయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య





**తల్లాడ, జులై 5 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి చెందిన గొల్లమందల కృష్ణయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బలవంతం లోకేశ్వరావు, నారపోగు జమలయ్య, గొల్లమందల శ్రీనివాసరావు, బలవంతం రవీంద్ర , తెల్లపుట్ట కృష్ణయ్య పాల్గొన్నారు.